# స్టేట్ కబడ్డీలో వెరిటాస్ సైనిక్ స్కూల్ స్వర్ణ విజయం

## జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు.. పెంటకోట యువకుడు మనోజ్ కుమార్ ప్రతిభకు గుర్తింపు



**పాయకరావుపేట జూలై 28 ప్రజా న్యూస్ నెట్వర్క్:** తిరుపతి వెరిటాస్ సైనిక్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్‌లో ఈ నెల 25 నుంచి 27 వరకు నిర్వహించిన అండర్–19 బాలుర రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నారు. రాష్ట్ర ఫైనల్‌లో విజయం సాధించిన జట్టు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది.ఈ జట్టుకు చెందిన క్రీడాకారులు సెప్టెంబర్ 20 నుంచి ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నారు.ఈ విజయంలో అనకాపల్లి జిల్లా పెంటకోట గ్రామానికి చెందిన గేదెల చిన అప్పలరాజు కుమారుడు గేదెల మనోజ్ కుమార్ ఆల్‌రౌండర్‌గా విశేష ప్రతిభ కనబర్చి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించాడు.గత ఏడాది జరిగిన అండర్–17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో కూడా మనోజ్ కుమార్ విజేతగా నిలిచి స్వర్ణ పతకం అందుకున్నాడు. అనంతరం బీహార్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రజత పతకాన్ని సొంతం చేసుకుని తన ప్రతిభను చాటుకున్నాడు.తాజాగా అండర్–19 రాష్ట్ర స్థాయిలో మరోసారి స్వర్ణ పతకం సాధించి జాతీయ జట్టుకు ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## యనమలను పరామర్శించిన రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి

## తేటగుంట క్యాంప్ కార్యాలయంలో భేటీ.. సత్యనారాయణ మృతికి సంతాపం



**తేటగుంట, జూలై 28 ప్రజా న్యూస్ నెట్వర్క్:** తేటగుంట: తెలుగు దేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడిని రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తేటగుంట క్యాంప్ కార్యాలయంలో పరామర్శించారు.ఇటీవల యనమల రామకృష్ణుడు సోదరుడు, ఏవీనగరం మాజీ సర్పంచ్ యనమల సత్యనారాయణ మృతి చెందిన నేపథ్యంలో పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు వరుసగా పరామర్శిస్తున్నారు.ఈ క్రమంలో బొడ్డు వెంకటరమణ చౌదరి తేటగుంట క్యాంప్ కార్యాలయానికి చేరుకుని యనమల రామకృష్ణుడిని కలిసి సత్యనారాయణ మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ స్థలాల పునఃప్రారంభించాలి
## -అట్రాసిటీ కమిటీ మండల అధ్యక్షుడు నీరుకట్టు శ్రీహరి డిమాండ్



**అనంతసాగరం జూలై 28 ప్రజాన్యూస్ నెట్ వర్క్ :** కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పాల రఘు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన ప్రభుత్వ స్థలాలను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షులు నీరుకట్టు శ్రీహరి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సులు గత కొంతకాలంగా మూతపడి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని వెంటనే పునఃప్రారంభించి, స్థానికంగా ఉన్న నిరుద్యోగ ఎస్సీ యువకులకు కేటాయించాలని కోరారు.ప్రభుత్వం ఎస్సీల ఆర్థిక అభివృద్ధి కోసం కేటాయించిన స్థలాలు, భవనాలు నిరుపయోగంగా ఉంటే నష్టమేనని అన్నారు. త్వరితగతిన అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆందోళన చేస్తామని హెచ్చరించారు

# చెరువు ఆక్రమణలను ఉపేక్షించొద్దు..!



**అనంతసాగరం జూలై 28 ప్రజాన్యూస్ నెట్ వర్క్ :** అనంతసాగరం చెరువులోని లోతట్టు ప్రాంతాలను కొందరు అక్రమంగా ఆక్రమించి చేపల గుంటలు తవ్వడంతో పాటు ఇతర పంటలు సాగు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సాగునీటి సంఘం అధ్యక్షుడు రాపూరి సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు టీడీపీ యువ ప్రధాన కార్యదర్శి మెట్టుకూరు మనోజ్ రెడ్డితో కలిసి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆర్ఐ రవికుమార్కు వినతిపత్రం అందజేశారు. చెరువులో అక్రమంగా చేపల గుంటలు ఏర్పాటు చేయడంతో పాటు ఇతర పంటలు సాగు చేస్తున్న వారిపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ చెరువులను ఆక్రమించడం వల్ల సాగునీటి వ్యవస్థ దెబ్బతినడంతో పాటు భవిష్యత్తులో రైతులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువు అసలు విస్తీర్ణాన్ని కాపాడేందుకు అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.చెరువులు రైతాంగానికి జీవనాధారమని, ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు పేర్కొన్నారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఆర్ఐ రవికుమార్, ఫిర్యాదుపై విచారణ చేపట్టి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు సమాచారం.

## పాయకరావుపేట హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనంపై ఆకస్మిక తనిఖీ



**పాయకరావుపేట, జూలై 28 ప్రజా న్యూస్ నెట్వర్క్:** రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేట హైస్కూల్‌లో మంగళవారం మధ్యాహ్న భోజన నిర్వహణను రాష్ట్ర కాపు డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ తీరును పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు, పాఠశాల సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. భోజనం నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యం తలెత్తితే సంబంధిత వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.తనిఖీ కార్యక్రమంలో ఎంఈఓ రమేష్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్ల విలియం కేరి, మాజీ ఎంపీటీసీ వేములపూడి అప్పారావు, పాయకరావుపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడపాటి శ్రీను, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సోమశిల ప్రాజెక్టు కుడి వైపు రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించిన చీఫ్ ఇంజనీర్



**అనంతసాగరం జూలై 28 ప్రజాన్యూస్ నెట్ వర్క్:** సోమశిలప్రాజెక్టు వద్ద జరుగుతున్నడైవర్షన్ ఛానల్ కుడివైపు రిటైనింగ్ వాల్ పనులను సోమవారం ప్రాజెక్టు సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ మరియు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి తెలుగు గంగ చీఫ్ ఇంజనీర్ శ్రీ "మీచీ వరప్రసాద్ గారు పరిశీలించి గుత్తైధారులకు మరియు ఇంజనీరింగ్ అధికారులకు పలుసూచనలు చేశారు.. పనుల నాణ్యతను ఎప్పటి కప్పుడు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించి సకాలంలో పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.పై కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ శ్రీ" రామచంద్ర మూర్తి, క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ" ఖ. ధనంజయ నాయుడు, ప్రాజెక్టు డివిజన్ నెంబర్ 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ "దీ. శ్రీ నివాస కుమార్ మరియు 4వ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ" =. రాజశేఖరరెడ్డి, ప్రాజెక్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీ "చీ, రవీంద్ర ప్రసాద్,గ్రా. మల్లికార్జున రావు, ఖ. విజయ్ బాబు, వీ. మురళి కృష్ణారెడ్డి, క్వాలిటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ" రాజేంద్ర ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీ"గ్రా. నిఖిల్, శ్రీ "ఇ. శరత్ చంద్ర, శ్రీ" ఇ. పెద్దిరాజు, శ్రీ "రాఖ. బాబుమియా, క్వాలిటీ కంట్రోల్ అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీ" వెంకటరెడ్డి, శ్రీ మతి "కామాక్షి, గుత్తేదారులు శ్రీ"దీ. వెంకటేశ్వర్లు, మరియు ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు...

## సింహగిరి ప్రదక్షిణకి పోటెత్తిన భక్తులు
## -అన్ని దారులు అప్పన్న కొండ వైపే



**ప్రజా న్యూస్. విశాఖపట్నం ,జూలై. 28** సింహగిరి ప్రదక్షిణకి భక్తులు పోటెత్తారు.. మంగళవారం తెల్లవారుజాము నుంచే అన్ని ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు భక్తి శ్రద్ధలతో తమ గిరిప్రదక్షిణ ప్రారంభించారు.. గోపాలపట్నం పెట్రోల్ బంక్ జంక్షన్ నుంచి అటు వేపగుంట జంక్షన్ నుంచి.. అలాగే ఆనందపురం.. హనుమంతువాక నుంచి.. వచ్చే భక్తులంతా కొండ దిగువన అప్పన్న తొలి పావంచ వద్ద కొబ్బరికాయ కొట్టి తమ ప్రదక్షణ ప్రారంభించారు.. వేలాదిమంది భక్తులు హరినామ స్మరణ నడుమ కోలహలంగా బయలుదేరారు. పాత. గోశాల జంక్షన్ వద్ద భక్తులకు పొంగలి ప్రసాదం.. మంచినీరు ఇతర సేవా కార్యక్రమాలను సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు.. ప్రత్యేక ఆహ్వానితులు.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ప్రారంభించారు.. రెండు రోజులపాటు సేవా కార్యక్రమాలు కొనసాగుతాయి అన్నారు.. ఎస్ఎన్ఆర్ ..ఆర్కే సంస్థలు ఏర్పాటుచేసిన ఆయా సేవా కార్యక్రమాలు అభినందనీయమని గంట్ల శ్రీనుబాబు కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ ఆర్ ఆర్ కె సంస్థల అధినేత బివి కృష్ణారెడ్డి.. మాజీ కార్పొరేటర్ రాపర్తి కన్నా మాజీ ధర్మకర్త సూరిశెట్టి సూరిబాబు.. పలువురు భక్తులు పాల్గొన్నారు..

## సెక్యూరిటీ గార్డ్ కి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్ జులై 28 ప్రజా న్యూస్ నెట్వర్క్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఇండస్ట్రీలోని శివశక్తి మేనేజ్మెంట్ సెక్యూరిటీ సర్వీస్ లో" సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావు అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏ కారణం లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, సెక్యూరిటీ కృష్ణారావు నీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... కృష్ణారావు గత సంవత్సరం డిసెంబర్ నెల వేతనం ఉండగా అవి ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావుని ఇబ్బంది పెడుతూ పంపించేవారూ, కార్మికుడు కృష్ణారావుకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, శ్రీ శివశక్తి మేనేజ్మెంట్ సెక్యూరిటీ సర్వీస్ వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావు కి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, మొత్తం, గత సంవత్సరం ఒక్క నెల డిసెంబర్ వేతనం ఇప్పించడం జరిగింది... సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావు మాట్లాడుతూ మాకు మా కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు లో ఊజ కి వ్యతిరేకం గా జరిగిన నిరసన ర్యాలీ కి భారీ స్పందన తో విఆర్సి సెంటర్ కిక్కిరిసింది



**నెల్లూరు జూలై 28 ప్రజాన్యూస్ నెట్ వర్క్ :** నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు, నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు,..ఇతర నియోజకవర్గ ఇంచార్జిలు విద్యార్థులు యువత ఆధ్వర్యంలో వేలాదిగా తరలి వచ్చిన విద్యార్థులు, నిరుద్యోగులు ఈ నిరసన ర్యాలీలో పాల్గొని..తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశారు. డీఎస్సీ అక్రమాలపై లోకేష్ రాజీనామా, జదీ× విచారణ కోరుతూ రోడ్డెక్కి పెద్ద ఎత్తున విద్యార్థులు నిరసన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, నిరుద్యోగ భృతి.. యువత విద్యార్థులకు ఇచ్చిన హామీలు.. తక్షణమే అమలు చేయాలని.. యువత డిమాండ్.ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పాల్గొన్నారు. డీఎస్సీ అక్రమాలపై జదీ× విచారణ,లోకేష్ రాజీనామా చేయాలంటూ విద్యార్థులు, యువత,నినాదాలతో ర్యాలీ నువ్వెత్తు ఉద్యమంలో ఎగిసింది ఎ=జ సెంటర్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు సాగిన ర్యాలీలో వందలాది మంది విద్యార్థులు పాల్గొని డీయస్సీ పేపర్ లీక్ పై మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలంటూ కదం తొక్కారు కూటమి ప్రభుత్వం.. విద్యార్థులు, యువతను వంచనకు గురిచేసిందని కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు మండిపడ్డారు. విద్యార్థులు యువతకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకుండా.. ఈ రోజు విద్యార్థులు, యువతను రోడ్లపైకి నెట్టారని అన్నారు. మెగా డీఎస్సీ అక్రమాలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ జరిపించి.. వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ పేరుతూ టీచర్ ఉద్యోగాలను అమ్ముకున్న చరిత్ర లోకేష్ దని అన్నారు. ఎలాంటి అర్హత లేని వారికి టీచర్ ఉద్యోగాలు కట్టబెట్టి.. విద్యావ్యవస్థ విలువలను మంత్రి లోకేష్ దిగజార్చారని మండిపడ్డారు. మెగా డీఎస్సీ ని అక్రమాలమయంగా మార్చిన మంత్రి నారా లోకేష్ తక్షణమే.. తన పదవికి రాజీనామా చేయాలన్నారు.స్పోర్ట్స్ కోటాలో ఇచ్చిన టీచర్ ఉద్యోగాలన్ని.. అక్రమమని.. దీనిపై ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈరోజు మెగా డీఎస్సీ పేరుతో లక్షలాదిమంది నిరుద్యోగులను ప్రభుత్వం .. మోసం చేసి వారి కడుపు కొట్టిందని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, వత్తి దీవెన నిధులు గురించి.. ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నిరుద్యోగులకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పి.. ఇంతవరకు ఒక్కరికి కూడా నిరుద్యోగ భృతి అమలు చేయలేదన్నారు. అర్హత పేరుతో చాలామంది తల్లులకు తల్లికి వందనం నిధులు ఎగ్గొట్టారని ధ్వజమెత్తారు. డీఎస్సీ పేపర్ లీక్ పై మంత్రి లోకేష్.. రాజీనామాతో పాటు విద్యార్థులు యువతకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దీనిపై.. మరింత దూకుడుగా ఉద్యమిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైడ్రాపై హైకోర్టు వ్యాఖ్యలు పేదల విజయానికి నిదర్శనం: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూలై 28 (ప్రజా న్యూస్ నెట్వర్క్):** హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యవహార శైలిపై రాష్ట్ర హైకోర్టు చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్వాగతించారు. పేట్ బషీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హైడ్రా కమిషనర్‌ను తొలగించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు పేద ప్రజల విజయమని, బీఆర్ఎస్ పేదల పక్షాన చేసిన పోరాటానికి లభించిన ప్రతిఫలమని పేర్కొన్నారు.హైడ్రా పేరుతో ప్రభుత్వం ప్రజలపై దురాక్రమ పాలన సాగించిందని ఆరోపించిన ఆయన, హైడ్రా దోపిడీ, అక్రమాలపై సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో సత్వర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా వ్యవస్థలు పనిచేయాలని హైకోర్టు తీర్పు స్పష్టం చేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిట్లర్ తరహా పాలనకు ఈ తీర్పు చెంపపెట్టులాంటిదని విమర్శించారు.హైడ్రా మున్సిపల్ శాఖ పరిధిలో పనిచేస్తున్నందున, హైకోర్టు తీర్పు నేపథ్యంలో రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా కొనసాగేందుకు నైతిక అర్హత కోల్పోయారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లే రేవంత్ రెడ్డి కూడా మున్సిపల్ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలకు అండగా నిలవాల్సిన హైడ్రా, వారిని విపత్తుల్లోకి నెట్టే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన కేపీ వివేకానంద్, "తమకు నచ్చిన వారికి నజరానా, నచ్చని వారికి జరిమానా" అనే విధానంతో హైడ్రాను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్నారు. హైడ్రా వల్ల జరిగిన మేలు కంటే ప్రజలకు కలిగిన నష్టమే ఎక్కువగా ఉందని వ్యాఖ్యానించారు.హైకోర్టుకు క్షమాపణ చెప్పిన రంగనాథ్, తనను తొలగించాలని న్యాయస్థానం ఆదేశించిన తర్వాత కూడా తన చర్యలను సమర్థించుకోవడం సరికాదన్నారు. న్యాయవ్యవస్థను గౌరవిస్తారా లేక వ్యక్తుల దుర్మార్గాలను ప్రోత్సహిస్తారా అన్నది ముఖ్యమంత్రి తేల్చుకోవాలని సవాల్ విసిరారు.హైడ్రా పేద, మధ్యతరగతి ప్రజలకు హైడ్రోజన్ బాంబులా మారిందని పేర్కొన్న ఆయన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రా వ్యవస్థను రద్దు చేస్తామని ఇప్పటికే ప్రకటించారని గుర్తు చేశారు. రంగనాథ్ స్థానంలో మరొకరు వచ్చినా ప్రభుత్వ వైఖరి మారకపోతే హైడ్రా తీరు మారదన్నారు.ప్రభుత్వం హైడ్రాకు మరిన్ని అధికారాలు అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించిన కేపీ వివేకానంద్, ప్రజాస్వామ్య విలువలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం గురించి మాట్లాడుతుంటే, రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నా స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.విద్యాశాఖ, పాలన, ప్రజా సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించిన ఆయన, రోజుకో డ్రామా, రోజుకో డైవర్షన్‌తో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీర్పుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, రాష్ట్రంలో మార్పు అనివార్యమని కేపీ వివేకానంద్ పేర్కొన్నారు.

# 89వ వార్డు చంద్రనగర్‌లో "ఇంటింటికి తెలుగుదేశం" ప్రచారం - పాల్గొన్న ప్రభుత్వ విప్ గణబాబు



**ప్రజా న్యూస్ . విశాఖపట్నం, జూలై. 28 :** కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన ప్రగతి, సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన 2. ఏళ్ల నమ్మకం... అభివృద్ధి, సంక్షేమం ఇంటింటి ప్రచార కార్యక్రమం విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా ఈరోజు 89వ వార్డు చంద్రనగర్ ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే గణబాబు పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే గణబాబు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ ప్రగతి నివేదికను అందజేశారు. వారి సమస్యలను, సూచనలను స్వయంగా అడిగి తెలుసుకుంటూ నమోదు చేసుకున్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా పెంచిన పెన్షన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద 3 ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలతో కూటమి ప్రభుత్వం సంక్షేమంలో సరికొత్త చరిత్ర సృష్టిస్తోందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ రాయబారిగా పనిచేస్తూ, మై టీడీపీ యాప్ ద్వారా ప్రజల స్పందనను నమోదు చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డికి ఘన నివాళులు



**తవుర్రారం,జూలై 28 ప్రజా న్యూస్ నెట్‌వర్క్:** మాజీ కేంద్ర మంత్రి, అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత స్వర్గీయ జైపాల్ రెడ్డి గారి 7వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని పీవీ నరసింహారావు మార్గ్ (నెక్లెస్ రోడ్)లో ఉన్న స్ఫూర్తి స్థల్ వద్ద మాజీ సీఎల్పీ నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానా రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జైపాల్ రెడ్డి భారత రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత, మేధస్సు, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన మహానేత అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను జాతీయ స్థాయిలో బలంగా వినిపించడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రజాసేవ, ప్రజాస్వామ్య విలువలు, నిష్పక్షపాత రాజకీయాలకు ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు.

## జాతీయ జెండా దిమ్మె ధ్వంసం.. అధికారుల నిర్లక్ష్యమా?



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి , జూలై 28 ప్రజా న్యూస్ నెట్‌వర్క్:** హుజూర్‌నగర్ పట్టణంలోని పంచాయతీ రాజ్ సబ్‌డివిజన్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన జాతీయ జెండా దిమ్మె ధ్వంసమైన స్థితిలో కనిపించడం స్థానికుల్లో ఆందోళనకు గురిచేస్తోంది. జాతీయ పతాకానికి ప్రతీకగా నిలిచే దిమ్మె దెబ్బతిన్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయం ఎదుటే ఇలాంటి పరిస్థితి నెలకొనడం బాధాకరమని, జాతీయ చిహ్నాల గౌరవాన్ని కాపాడే బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. వెంటనే దిమ్మెను మరమ్మతు చేసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ జాతీయ పతాకానికి తగిన గౌరవం కల్పించాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## హుజూర్‌నగర్‌లో ఎస్ఐఆర్ డిజిటైజేషన్ 100 శాతం పూర్తి

### తెలంగాణలో తొలి నియోజకవర్గంగా నిలిచే దిశగా హుజూర్‌నగర్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి , జూలై 28 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :** ఏ ూ జూ ం్ న గ ం్ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్) డిజిటైజేషన్ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేసినట్లు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత కీలకమైన పత్రం అని, ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం ఎన్నికల పారదర్శకతకు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ లక్ష్యంతో నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన సిబ్బంది సమిష్టిగా పనిచేసి ఎస్ఐఆర్ డిజిటైజేషన్‌ను పూర్తిచేశారని తెలిపారు. ఈ విజయానికి సహకరించిన ప్రతి కార్యకర్త, నాయకుడు, ప్రజాప్రతినిధికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. గ్రామాలు, వార్డుల వారీగా ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించడం, అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు చేపట్టడం ద్వారా ఈ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేశామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే 100 శాతం ఎస్ఐఆర్ డిజిటైజేషన్ పూర్తి చేసిన తొలి నియోజకవర్గంగా హుజూర్‌నగర్ నిలిచే అవకాశం ఉందని, దీనికి సంబంధించిన అధికారిక ధ్రువీకరణ త్వరలోనే వెలువడే అవకాశముందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు విలువైనదని, ఓటరు జాబితా ఖచ్చితత్వం ఎన్నికల విశ్వసనీయతను మరింత పెంచుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సమన్వయం, క్రమశిక్షణతో ప్రజా సేవలో ముందుండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయడం అభినందనీయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

